క్లుప్తంగా

ఆర్థిక సాయం అందజేత



కోనరావుపేట: నిమ్మపల్లి గ్రామానికి చెందిన విక్కుర్తి సత్తయ్య కుటుంబానికి పలువురు ఆర్థిక సాయం అందజేశారు. సత్తయ్య అనారోగ్యంతో ఇటీవల మృతిచెందాడు. వారిది పేద కుటుంబం కావడంతో ఫ్రెండ్స్ యూత్, సర్పంచ్ కదిరె శ్రీనివాస్, ఉప సర్పంచ్ దొంతరవేణి శ్రీనివాస్‌గౌడ్, ఎంపీటీసీ గోగు భారత కలిసి రూ.22వేల నగదు, బియ్యం సంచి అందజేశారు. గ్రామ గౌడ సంఘం ఆధ్వర్యంలో రూ.13వేలు అందజేశారు. వెంగళ తిరుపతి, భూపతిరెడ్డి, గౌడ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అక్రమంగా ఉద్యోగాలు పొందిన వారిపై చర్యలు తీసుకోవాలి



మాట్లాడుతున్న బాల్‌రెడ్డి

ముస్తాబాద్: నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగాలు పొందినవారిపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ బంధుప్రీతితో పోతుగల్, మోహినికుంటలకు చెందిన వ్యక్తులకు అక్రమంగా, అన్యాయంగా ఉద్యోగాలు కల్పించారని ఆరోపించారు. సదరు వ్యక్తులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, నాయకులు చక్రాధర్‌రెడ్డి, గజ్జెల రాజు, బుర్ర రాములు, దీటి నర్సింలు, ఆంజనేయులు, తలారి నర్సింలు, గోవర్దన్, రంజానీ నరేశ్, బాల్‌రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

దమ్మన్నపేట యువకుడికి అరుదైన అవకాశం



గంభీరావుపేట: గంభీరావుపేట మండలం దమ్మన్నపేటకు చెందిన విస్లావత్ సురేందర్ ఉస్మానియా విశ్వవిద్యాలయంలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్(ఐసీఎస్ఎస్ఆర్)లో పోస్ట్–డాక్టోరల్ ఫెలోషిప్‌నకు ఎంపికయ్యారు. గతంలో పాండిచ్చేరి యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పొందిన సురేందర్ ప్రస్తుతం రాష్ట్రంలోని రాజన్న జోన్‌లోని స్కూల్ స్టూడెంట్స్‌పై తన పరిశోధనను కొనసాగిస్తున్నారు. ఫెలోషిప్‌నకు ఎంపికవడంపై సురేందర్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

అక్షింతలు పంపిణీ



అక్షింతలు అందజేస్తున్న ఫాజుల్‌నగర్ గ్రామస్తులు

వేములవాడరూరల్: ఫాజుల్‌నగర్ గ్రామంలో శుక్రవారం గ్రామస్తులు ఇంటింటా అక్షింతల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి మాట్లాడుతూ.. అయోధ్య రామ మందిర నిర్మాణం పూర్తయి మనకు అందుబాటులోకి రావడం శుభసూచకమన్నారు. ఈనెల 22న హనుమాన్ గుడి వద్ద స్క్రీన్ ఏర్పాటు చేసి అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్‌నగర్‌లో..

తంగళ్లపల్లి: మండెపల్లి కేసీఆర్‌నగర్(డబుల్ బెడ్‌రూం) సముదాయంలో శుక్రవారం శ్రీఅయోధ్య రాములవారి అక్షింతలను ఇంటింటా పంపిణీ చేశారు. మామిడాల రాజు, అడిచెర్ల శ్రీధర్, అన్నల్దాస్ మధు, బూర తిరుపతి, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల తొట్టి కోసం ఆందోళన

గంభీరావుపేట: మండల కేంద్రంలోని దోసల గూడెం శివారులో పశువుల తొట్టిని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ మాల మహానాడు నాయకులు శుక్రవారం ఆందోళన చేశారు. తొట్టి కూలిపోయి ఏడాది గడుస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దోసల చంద్రం, పిట్ల రఘు, లక్కం బాబు తదితరులు పాల్గొన్నారు.

బిల్లులు అధికంగా వేశారని..

వీర్నపల్లి: వన్‌పల్లి, గర్జనపల్లి గ్రామాల్లో గృహ విద్యుత్ బిల్లులు అధికంగా వేశారని వినియోగదారులు శుక్రవారం ఆందోళన చేశారు. బిల్లులను సరిచేయాలన్నారు.

సెంట్రల్ టెలికాం అడ్వయిజర్ సభ్యులకు అభినందనలు

ఎల్లారెడ్డిపేట(సిరిసిల్ల): పదిర, రాచర్లగొల్లపల్లి గ్రామాలకు చెందిన మద్దుల బుగ్గారెడ్డి, పిట్ల శ్రీశైలం సెంట్రల్ టెలికాం అడ్వయిజర్ బోర్డు సభ్యులుగా నియామకం కాగా.. శుక్రవారం వారిని ఎంపీ బండి సంజయ్‌కుమార్ అభినందించారు. సంజయ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

సీహెచ్‌సీగా మారినా పీహెచ్‌సీ సేవలే

- ఏడాది గడుస్తున్నా అందుబాటులోకి రాని సౌకర్యాలు
- పీహెచ్‌సీ సిబ్బందితోనే వైద్యసేవలు
- వైద్యాధికారులను నియమించాలని విజ్ఞప్తి



మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం

గంభీరావుపేట(సిరిసిల్ల): మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్‌సీ) వైద్య విధాన పరిషత్‌లోకి చేరి సామాజిక ఆరోగ్య కేంద్రంగా మారింది. ఏడాది గడిచినా సీహెచ్‌సీలో ఉండాల్సిన సౌకర్యాలు, ఉద్యోగులు అందుబాటులోకి రాలేదు. దీంతో సీహెచ్‌సీ సేవలు అందడం లేదు. పేరుకు మాత్రమే సీహెచ్‌సీగా మారింది. పీహెచ్‌సీ సిబ్బందితోనే వైద్యసేవలందిస్తున్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో నలుగురు వైద్యాధికారులు పనిచేస్తున్నారు. కాగా సీహెచ్‌సీలో గైనకాలజిస్ట్, పీడియాట్రిషన్, అనస్తషీయా, సర్జన్ ఇతర విభాగాల అధికారులు అందుబాటులో ఉండాల్సి ఉంది. కానీ ఏడాది గడిచినా అధికారుల పోస్టులు భర్తీకాలేదు. ఆయా విభాగాలకు సంబంధించిన పరికరాలు సమకూరడం లేదు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలనే లక్ష్యంతో సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చి ఆపై దానిని పట్టించుకోవడం లేదన్న విమర్శలున్నాయి. నిత్యం వందమందికి పైగా రోగులు వివిధ సేవలకోసం ఆస్పత్రికి వస్తున్నారు. దవాఖానలో రోగులకు ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం ఆహారం అందిస్తున్నారు. ఆక్సిజన్ సిలిండర్లను అందుబాటులోకి తెచ్చారు. శానిటేషన్ సిబ్బందిని నియమించారు. మండల పరిధిలోని లింగన్నపేటలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఏర్పాటు చేశారు. అయితే సీహెచ్‌సీలో వైద్యాధికారులను నియమించి, సౌకర్యాలను ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మెరుగైన వైద్యం అందించాలి



గంభీరావుపేట ప్రభుత్వాసుపత్రిని సామాజిక ఆరోగ్య కేంద్రంగా మార్చడం ఆనందంగా ఉంది. ఏడాది గడుస్తున్నా ఇప్పటికీ వైద్యాధికారులను నియమించకపోవ డం, సౌకర్యాలు కల్పించకపోవడంతో పూర్తిస్థాయిలో సే వలందడం లేదు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టి మెరుగైన వైద్యం అందేలా చూడాలని కోరుతున్నాం.

– కోడె రమేశ్, గంభీరావుపేట

వైద్య సేవలందిస్తున్నాం



ప్రస్తుతం రోగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా వైద్య సేవలందిస్తున్నాం. సీహెచ్‌సీకి అవసరమైన అధికారులను ఇంకా కేటాయించలేదు. ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుంది. ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్ రోగులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నాం. వైద్యులు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నారు.

– శ్రీనివాస్, ఆస్పత్రి సూపరింటెండెంట్, గంభీరావుపేట



ప్రమాదకరంగా విద్యుత్ స్తంభం

వేములవాడరూరల్: వేములవాడ మున్సిపల్ పరిధి కోనాయపల్లి 13వ వార్డులోని హన్మక్కపల్లి ప్రాంతంలో విద్యుత్ స్తంభం ప్రమాదకరంగా మారింది. వేములవాడ నుంచి నూకలమర్రికి వెళ్లే ప్రధాన రోడ్డు పక్కన కొన్నినెలలుగా స్తంభం వంగి ఉంది. ఎలాంటి సపోర్టు లేకపోవడంతో ఎప్పుడు ఏ ప్రమాదం చోటు చేసుకుంటుందోనని భయాందోళనకు గురవుతున్నారు. అయినా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని వార్డు ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సంక్షిప్త వార్తలు

ఉప ముఖ్యమంత్రిని కలిసిన కార్మికులు

ముస్తాబాద్(సిరిసిల్ల): మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను శుక్రవారం కార్మికులతో కలిసి విజ్ఞప్తి చేసినట్లు మండల అధ్యక్షురాలు సంతోష తెలిపారు.

చర్యలు తీసుకోవాలి

ముస్తాబాద్: నామాపూర్‌లోని మల్లారెడ్డి చెరువుకు గండి కొట్టి నీటిని అక్రమంగా తరలించుకుపోతున్న వ్యక్తులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని నాయకులు తోట ధర్మేందర్, మహిపాల్‌యాదవ్ నాయబ్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు.

వివేకానందుడి బోధనలు ఆచరణీయం

సిరిసిల్లటౌన్: యువశక్తిని ప్రపంచానికి చాటిన స్వామి వివేకానందుడి బోధనలు ఆచరణీయమని ఏబీవీపీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో వివేకానంద జయంతి నిర్వహించారు. జిల్లా కో–కన్వీనర్ రంజిత్, నాగరాజు ఆధ్వర్యంలో యువకులు రక్తదానం చేశారు. డాక్టర్లు లక్ష్మీనారాయణ, అరుణ్‌కుమార్ అభినందించారు. చేనేతన్న చౌక్‌లో సామాజిక సమరసత వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రమేశ్‌చారి, పవన్, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు. వివేకానంద విద్యానికేతన్‌లో ప్రిన్సిపాల్ బుచ్చారావు తదితరులు పాల్గొన్నారు.



బ్యాటింగ్ చేస్తున్న కొండూరి రవీందర్‌రావు

క్రీడలతో పోటీతత్వం

సిరిసిల్లటౌన్: క్రీడలు పోటీతత్వాన్ని పెంచుతాయని నాఫ్‌స్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు అన్నారు. సిరిసిల్ల ప్రభుత్వ కళాశాల మైదానంలో శుక్రవారం మదీన యూత్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటును ప్రారంభించి మాట్లాడారు. కొండూరి రవీందర్‌రావు, మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ క్రికెట్ ఆడి వీక్షకులను అలరించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు జిందం చక్రపాణి, రాష్ట్ర, జిల్లా నాయకులు గూడూరి ప్రవీణ్, బొల్లి రామ్మోహన్, కౌన్సిలర్లు, నిర్వాహకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత

తంగళ్లపల్లి: గండిలచ్చపేట గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు శుక్రవారం ట్రోఫీని నాయకుడు నీరటి బాబు అందజేశారు. బాబు మాట్లాడుతూ.. సర్పంచ్ నీరటి లక్ష్మీ ఆధ్వర్యంలో పోటీల్లో గ్రామానికి చెందిన కర్రోళ్ల బాలయ్య టీమ్ విన్నర్‌గా నిలిచారని, విన్నర్‌కు రూ.5వేలు, రన్నరప్‌కు రూ.2,500 మనీ ప్రైజ్‌తో పాటు బహుమతులు అందజేసినట్లు తెలిపారు.

రేపటి నుంచి క్రికెట్ పోటీలు

వీర్నపల్లి: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలో ఈనెల 14, 15ల్లో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య ఆధ్వర్యంలో మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి, వీర్నపల్లి ఎంపీటీసీ మల్లారపు అరుణ్‌కుమార్ తెలిపారు. విలేజ్ టూ విలేజ్ స్థాయిలో జరిగే ఈ పోటీల్లో విన్నర్, రన్నర్ బహుమతులు ఇస్తామన్నారు. 9989059767 నెంబర్‌కు కాల్ చేసి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.



ఎల్లారెడ్డిపేటలో నివాళి అర్పిస్తున్న నాయకులు



ముస్తాబాద్‌లో నాయకుల నివాళి



తంగళ్లపల్లిలో..

స్వామి వివేకానందకు నివాళి

వేములవాడ/వేములవాడఅర్బన్/తంగళ్లపల్లి/చందుర్తి/కోనరావుపేట/ముస్తాబాద్/ఎల్లారెడ్డిపేట/గంభీరావుపేట/రుద్రంగి: జాతీయ యువజన దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్వామి వివేకనంద జయంతిని నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహించారు. వివేకనందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు వ్యాసరచన, క్విజ్ పోటీలు నిర్వహించారు. రాణించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. పలు పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వేములవాడలో యువ ఫౌండేషన్ ఆధ్వర్యంలో యువ రన్



వేములవాడఅర్బన్: బహుమతి అందిస్తున్న ప్రిన్సిపాల్ ప్రమోద్‌కుమార్



గంభీరావుపేట: పాల్గొన్న నాయకులు



నిజామాబాద్‌లో నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

సమస్యలపై ధ్వజమెత్తిన సభ్యులు



అధికారులను ప్రశ్నిస్తున్న సభ్యులు

చందుర్తి: సభలో తీర్మానించిన సమస్యలను పరిష్కరించడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారంటూ సభలో సభ్యులు ధ్వజమెత్తారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎంపీపీ బైరగోని లావణ్య అధ్యక్షత వహించగా.. జెడ్పీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సభ ప్రారంభంలో జోగాపూర్ ఎంపీటీసీ సభ్యుడు మ్యాకల గణేశ్ మాట్లాడుతూ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవకతవకలు జరిగాయని, ధాన్యం కొనుగోలుకు సంబంధించిన రికార్డులతో హాజరు కావాలని ఐదు మాసాల క్రితం సభను వాయిదా వేశామని, ఇప్పటివరకు లెక్కలు చెప్పకపోవడంలో సింగిల్‌విండో సిబ్బంది ఆంతర్యమేమిటని ప్రశ్నించారు. ఆర్‌అండ్‌బీ అధికారులు ప్రతిసారి హాజరు కావడం లేదని, ఆర్‌అండ్‌బీ పరిధిలో గల రోడ్ల మరమ్మతు చేయాలని పలుమార్లు కోరినా ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని మూడపల్లి గ్రామ సర్పంచ్ చిలుక అంజిబాబు ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మీ పథకంతో ఆటోవాలాలు ఉపాధి కోల్పోయారని, వారికి ప్రభుత్వం జీవనభృతి చెల్లించి ఆదుకోవాలని మండల కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్ డిమాండ్ చేశారు. చందుర్తి –మేడిపల్లి మండలాల ప్రజలకు రోడ్డు నిర్మాణానికి రూ.19.73కోట్ల నిధులను కేటాయించగా.. అనుమతులు తీసుకురావడంలో అధికారులు, పాలకులు విఫలమయ్యారని సభ్యులు ఆరోపించారు. ఐదేళ్ల పదవీకాలంలో ఆశించిన స్థాయిలో గ్రామాలను అభివృద్ధి చేయలేకపోయామని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ లూజ్ లైన్‌లు సరి చేయడంలో సెస్ సిబ్బంది పూర్తిగా విఫలమైందని ధ్వజమెత్తారు. సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, ఐకేపీ ఏపీఎం రజిత, ఉపాధిహామీ ఏపీఎం రాజయ్య, వివిధ శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

18న మండల సర్వసభ్య సమావేశం

గంభీరావుపేట: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 18న ఎంపీపీ వంగ కరుణ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. సమావేశానికి మండల అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు మధ్యాహ్నం 12 గంటలకు హాజరు కావాలని కోరారు.

నియామకం

కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా రాజ్యలక్ష్మి



బోయినపల్లి: మాన్వాడ గ్రామానికి చెందిన ఐరెడ్డి రాజ్యలక్ష్మిని మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలిగా నియమిస్తున్నట్లు జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియామకానికి సహకరించిన ప్రభుత్వ విప్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా అధ్యక్షురాలు కాముని వనిత, నాయకులు వన్నెల రమణారెడ్డి, కూస రవీందర్, రామిడి శ్రీనివాస్, వేసిరెడ్డి దుర్గారెడ్డికి రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

బీజేపీ మండల అధ్యక్షుడిగా అంజాగౌడ్



ముస్తాబాద్: బీజేపీ మండల అధ్యక్షుడిగా నామాపూర్‌కు చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త మేర్గు అంజాగౌడ్‌ను నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. బీజేపీ బలోపేతానికి, రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో విశేష కృషి చేసేందుకు అంజాగౌడ్‌కు అవకాశం కల్పించినట్లు జిల్లా అధ్యక్షుడు పేర్కొన్నారు. అంజాగౌడ్‌ను బీజేపీ అసెంబ్లీ ఇన్‌చార్జి కరెడ్ల మల్లారెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రావు, క్రాంతి, జనార్దన్, మహేందర్ తదితరులు అభినందించారు.

ఎస్‌వీహెచ్ఎస్ జిల్లా కన్వీనర్‌గా రాజశేఖర్



బోయినపల్లి: సహచార హక్కు వికాస సమితి(ఎస్‌వీహెచ్ఎస్) జిల్లా కన్వీనర్‌గా తడగొండ గ్రామానికి చెందిన దయ్యాల రాజశేఖర్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ వై.కృష్ణారెడ్డి ప్రకటనలో తెలిపారు. నియామకానికి సహకరించిన కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ధూప దీప కార్యవర్గం ఎన్నిక



సిరిసిల్లటౌన్: మండల ధూప, దీప, నైవేద్య అర్చక సంఘం నూతన కార్యవర్గాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోడం వెంకటేశం, ఉపాధ్యక్షుడిగా పాడిచేటి వెంకటాచార్య, కార్యదర్శిగా సిరిపురం లక్ష్మినారాయణ, కోశాధికారిగా పంతగాని రాజేశం, కార్యవర్గ సభ్యులుగా బొద్దుల కిరణ్, పాడిచేటి గోపికృష్ణ, ఆచార్య, దిడ్డి రాజేశం, కొక్కుల సతీష్ ఎన్నికయ్యారు. సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి వెగ్గలం సంతోష్‌శాస్త్రి, జిల్లా ఇన్‌చార్జి మరిగంటి కొండమాచార్య తదితరులు పాల్గొన్నారు.

భువిపై హరివిల్లులు.. ముగ్గులు



బహుమతులు అందజేస్తున్న డీఈవో



గంభీరావుపేటలో..

సిరిసిల్లటౌన్: మహిళల చేతుల్లోంచి జాలువారిన ముగ్గులు నింగిలో విరిసిన హరివిల్లుగా డీఈవో రమేశ్‌కుమార్, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ అయాజ్ అభివర్ణించారు. శుక్రవారం గోపా ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా సిరిసిల్ల పట్టణం బతుకమ్మ ఘాట్‌లో ముగ్గుల పోటీలను నిర్వహించగా.. వారు మాట్లాడారు. విజేతలకు బహుమతులు అందించారు. గోపా జిల్లా అధ్యక్షుడు కంచర్ల అమరేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు నాగుల శ్రీనివాస్‌గౌడ్, బాలగౌడ్, బుర్ర శ్రీనివాస్, అంజాగౌడ్, నాగరాజు, మహేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి వేడుకలు

రుద్రంగి: మండల కేంద్రంలోని కృవేష్ణణి టాలెంట్ స్కూల్‌లో శుక్రవారం ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థులు మైదానంలో అందమైన రంగవల్లులను వేశారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు, కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్‌లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో..

వేములవాడఅర్బన్: అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. బహుమతులు అందజేశారు. ప్రిన్సిపాల్ వడ్లూరి శ్రీనివాస్, అధ్యాపకులు తదితరులున్నారు.

గంభీరావుపేటలో..

గంభీరావుపేట: మండల కేంద్రంలోని ఆక్స్‌ఫర్డ్ హైస్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. సందేశంతో కూడిన ముగ్గు వేసి ఆకట్టుకున్నారు. చిన్నారుల వేషధారణలు, వేడుకలు ఆకట్టుకున్నాయి.

అపూర్వ సమ్మేళనం



తంగళ్లపల్లి(సిరిసిల్ల): తంగళ్లపల్లి ప్రభుత్వ పాఠశాల 1997–98 బ్యాచ్ పదోతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం శుక్రవారం స్థానిక ఇంపీరియల్ గార్డెన్‌లో ఘనంగా నిర్వహించారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి సన్మానించారు.

శ్రీగోదారంగనాథుల కల్యాణం





కల్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులు, ఎల్లారెడ్డిపేట: కల్యాణం జరిపిస్తున్న వేద పండితులు

వేములవాడరూరల్: ఎదురుగట్ల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రీగోదాదేవి రంగనాథుల స్వామివార్ల కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8 గంటలకు సుప్రభాత సేవ, 10 గంటలకు ఎదుర్కోళ్లు, ఆలయం చుట్టూ విగ్రహాల ప్రదక్షిణ చేశారు. అనంతరం స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తులను అలంకరించి కల్యాణోత్సవం నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం జరిపారు. ఎదురుగట్ల సర్పంచ్ సోయినేని కరుణాకర్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు సోయినేని లహరి దంపతులు పట్టువస్త్రాలు అందజేశారు. ఆలయ చైర్మన్ సంపేట గంగరాజు, ఎంపీపీ బండ మల్లేశం, జెడ్పీటీసీ ఏశ వాణి తిరుపతి, బీఆర్ఎస్ నాయకులు మనోహర్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ బాల్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు సామ తిరుపతిరెడ్డి, బొడ్డు రాములు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని సుప్రసిద్ధ శ్రీవేణుగోపాలస్వామి ఆలయం ఆధ్వర్యంలో శుక్రవారం గోదా రంగనాథ స్వామి కల్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటలకు కూడారై 27వ పాశురం సందర్భంగా 108 గంగాళాలతో పాయసం ఉత్సవం ఎంతో వైభవంగా జరిపారు. పూలతో ప్రత్యేకంగా అలంకరించిన పెళ్లి పందిరిలో విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, నీరాజన, మంత్రపుష్పాలను శాస్త్రోక్తంగా కల్యాణం చేశారు. అన్నదానం నిర్వహించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, సద్ది లక్ష్మారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గడ్డం జితేందర్, వైస్ చైర్మన్ గంట వెంకటేష్‌గౌడ్, సభ్యులు నంది కిషన్, మెగి నర్సయ్య, ముత్యాల ప్రభాకర్‌రెడ్డి, బండారి బాల్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.